

ప్రజా **రిపబ్లిక్**

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్పోర్ట్ ఎడిషన్ Evening 6PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 90 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/-

ఆదివారం 03 నవంబర్ 2024

RNI No: APTEL/2023/87888

Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole



GV MALL
shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA


# అంబులెన్స్‌లో ఉత్సవానికి.. కేంద్రమంత్రిపై కేసు..!

## కేంద్రమంత్రి సురేశ్ గోపిపై కేసు నమోదైంది.

తిరువనంతపురం: కేంద్రమంత్రి సురేశ్ గోపి పై కేసు నమోదైంది. ఆయన అంబులెన్స్‌లో త్రిశ్శూర్ ఉత్సవానికి రావడమే అందుకు కారణం. రాజకీయపక్షాల ఫిర్యాదు మేరకు తాజాగా కేరళ పోలీసులు కేసు నమోదు చేశారు.త్రిశ్శూర్ పూరం అనేది కేరళలో ప్రసిద్ధమైన ఉత్సవం. లోక్‌సభ ఎన్నికల సమయంలో త్రిశ్శూర్ నుంచి పోటీకి దిగిన సురేశ్ గోపి.. ఈ ఉత్సవానికి తన వాహనంలో కాకుండా అంబులెన్స్‌లో వచ్చారు. దీన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండించాయి. సురేశ్ గోపికి సహాయం చేసేందుకేఉత్సవానికి అంతరాయం కలిగించినట్లు ఆరోపించాయి.



నాటి నుంచి దీనిపై వివాదం నడుస్తోంది. తాజాగా దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.దీనిపై సురేశ్ గోపి స్పందించారు. అవన్నీ ఆరోపణలంటూ తోసిపుచ్చారు. "ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లు నేను అంబులెన్స్‌లో ఉత్సవానికి రాలేదు. అవన్నీ అవాస్తవాలు. నా సొంత కారులోనే అక్కడికి వచ్చాను. నేను అంబులెన్స్‌లో రావడం ఎవరైనా చూశారా..? ఒకవేళ చూస్తే అందుకు తగిన ఆధారాలు చూపించాలి. మీరు నిజాన్ని బయటపెట్టాలంటే.. సీఎం పినరయి విజయన్ ఆధ్వర్యంలోని పోలీసులు విచారణ సరిపోదు. ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను సీబీఐకు అప్పగించాలి. నేను అన్నింటికీ సిద్ధంగా ఉన్నా" అంటూ సవాల్ విసిరారు. సార్వత్రిక ఎన్నికల్లో త్రిశ్శూరు నుంచి సురేశ్ గోపి విజయం సాధించారు. సీపీఐ నేత వీఎస్ సునీల్ కుమార్పై దాదాపు 70వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఉత్తరాదిలో బలంగా ఉన్న కాషాయ పార్టీ.. ఈ ఎన్నికల్లో త్రిశ్శూర్ గెలవడంతో కేరళలో తొలిసారి ఖాతా తెరిచింది.

# ఇంద్రకీలాద్రిపై గాజుల అలంకరణలో దర్శనమిచ్చిన దుర్గమ్మ

ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ వర్ణాల గాజులతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.



విజయవాడ, నవంబర్ ,03(రిపబ్లిక్ న్యూస్): ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వివిధ వర్ణాల గాజులతో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. కార్తికమాసం రెండో రోజు దాతలు ఇచ్చిన గాజులతో దుర్గమ్మను అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ అలంకరణలో సౌభాగ్యవతిగా వెలిగిపోతున్న అమ్మవారికి భక్తులు తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన హోం మంత్రి అనిత

**తిరుపతి జిల్లా వడమాలపేట మండలంలో హత్యాచారానికి గురైన చిన్నారి కుటుంబాన్ని రాష్ట్ర హోం మంత్రి అనిత పరామర్శించారు.**

తిరుపతి, నవంబర్ ,03 (రిపబ్లిక్ న్యూస్): తిరుపతి జిల్లా వడమాలపేట మండలంలో హత్యాచారానికి గురైన చిన్నారి కుటుంబాన్ని హోం మంత్రి అనిత పరామర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. అంతకుముందు చిన్నారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వం బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని, చిన్నారి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మూడున్నరేళ్ల చిన్నారిని అత్యాచారం చేసి, హతమార్చి.. మృతదేహాన్ని పూడ్చిపెట్టాడో కామంధుడు. తిరుపతి జిల్లాలో శుక్రవారం రాత్రి జరిగిన ఈ ఘటన సంచలనం రేకెత్తించింది.

# రెండో రాజధానిగా వరంగల్ అభివృద్ధి :మంత్రి పొంగులేటి




భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

వరంగల్, నవంబర్ ,03 (రిపబ్లిక్ న్యూస్): భద్రకాళి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వరంగల్లో భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆలయ మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఇక్కడి జలాశయాన్ని తాగునీటి జలాశయంగా మారుస్తామని చెప్పారు. భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్వే చేయించి నిర్మాణాలను తొలగిస్తామని చెప్పారు. వరంగల్లు రాష్ట్రానికి రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్రం అనుమతిస్తే మామునూరు విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# ప్రారంభమైన జిల్లాస్థాయి కరాటే పోటీలు

## ప్రారంభించిన డాక్టర్ రామకృష్ణారెడ్డి.

### కరాటే శిక్షణ విద్యార్థులకు స్వీయ రక్షణ కోసం అవసరం: డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల నవంబర్ 3 (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లా జీత్ కునే డో కరాటే సంఘం ఆధ్వర్యంలో, ఆదివారం నంద్యాల రామక్రిష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి,టోర్నమెంట్ డైరెక్టర్ బాలకృష్ణ నిర్వహణలో నంద్యాల జిల్లా స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు.




కరాటే పోటీలు ప్రారంభిస్తున్న డాక్టర్ రామకృష్ణారెడ్డి.

ఈ సందర్భంగా నంద్యాల జిల్లా జీత్ కునే డో కరాటే సంఘం అధ్యక్షుడు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కరాటే శిక్షణ వలన విద్యార్థులలోక్రమశిక్షణ,ఏకాగ్రత ఇనుమడిస్తాయన్నారు.మార్షల్ ఆర్ట్స్ శిక్షణ వలన బాలల లో శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం పెరుగుతాయని అన్నారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు.క్రీడాకారులు నిరంతరం సాధన చేసి తమ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకుంటూ ఉండాలని కోరారు. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు ఆత్మ రక్షణ కోసం కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ లో ప్రభుత్వ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించడం ప్రస్తుత పరిస్థితులలో ఎంతో అవసరం అన్నారు. 150 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్ ,కరాటే మాస్టర్లు బాలకృష్ణ, నూర్ భాషా, రామకృష్ణ, జోత్స్న,నాగేంద్ర, సుబ్బు, నవీన్, భరత్, జయచంద్ర, మనిషా రెడ్డి, రమణ, జాషువా, అఫ్జల్,ఉదయ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రుణమాఫీ, రేషన్ కార్డుకు లింకు పెట్టడమేంటి : భాజపా ఎంపీ లక్ష్మణ్



**రుణమాఫీ చేస్తామని, రైతుబంధు పెంచి ఇస్తామని వాగ్దానాలన్నీ చేసిన రేవంత్రెడ్డి ప్రభుత్వం వాటిని ఎగ్గొట్టిందని భాజపా ఎంపీ కె. లక్ష్మణ్ తెలిపారు.**

హైదరాబాద్, నవంబర్ ,03 (రిపబ్లిక్ న్యూస్): రుణమాఫీ చేస్తామని, రైతుబంధు పెంచి ఇస్తామని చేసిన వాగ్దానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎగ్గొట్టిందని భాజపా ఎంపీ కె. లక్ష్మణ్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 'రైతులకు రైతుబంధు రాదు, రుణమాఫీ పూర్తి కాదు, బోనస్ బోగస్ అయిపాయే' అని ఎద్దేవా చేశారు. పంటలు కొనే దిక్కు లేదు.. పత్తి రైతులకు మద్దతు ధర లేదన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చే సమయంలో రేషన్ కార్డు ఆధారంగా ఇచ్చారా? రుణమాఫీకి, దీనికి లింకు పెట్టడమేంటి? అని ప్రశ్నించారు. "అధికారంలోకి వచ్చేందుకు మాయమాటలు చెప్పారు. రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక రోజుకో మాట మాట్లాడుతూ అన్నదాతలను మోసం చేస్తున్నారు. కాంగ్రెస్ వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్న రేవంత్ రెడ్డి.. ఆ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు, పరీక్షలు ఎప్పుడు నిర్వహించారో చెప్పే దమ్ముందా? గతేడాది శాసనసభ ఎన్నికలకు ముందు ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి విద్యార్థులకు నమ్మబలికారు.. ఆ హామీలన్నీ ఏమయ్యాయి? అధికారంలోకి వచ్చిన పది నెలల్లో కాంగ్రెస్ నాయకులు 25 విదేశీ పర్యటనలు చేశారు. రైతుబంధు, రుణమాఫీకి పైసలు లేవు కానీ మీ విదేశీ పర్యటనలకు డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయి? పథకాలను అమలు చేయకుండా తెరపైకి రోజుకో డైవర్షన్ తెస్తూ హైడ్రామా' చేస్తున్నారు. కొత్త ప్రాజెక్టులు నిర్మించడం లేదు.. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలేదు. తేమ పేరుతో అడ్డగోలుగా కొర్రీలు పెట్టి పత్తి కొనకుండా నిరాకరిస్తున్నారు. 420 హామీల అమలు చేతకాక రోజుకో డ్రామా ఆడుతున్నారు" అని లక్ష్మణ్ విమర్శించారు.

# మాచర్ల ఎమ్మెల్యే బావమరిదిపై రౌడీమూకల దాడి



మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి బావమరిది కృష్ణారెడ్డిపై రౌడీమూకలు దాడి చేశారు.

మాచర్ల, నవంబర్ ,03 (రిపబ్లిక్ న్యూస్): పల్నాడు జిల్లా మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి బావమరిది కృష్ణారెడ్డిపై రౌడీమూకలు దాడి చేశారు. అప్పు సొమ్ము తిరిగి ఇవ్వమన్నందుకు ఆయనపై దాడి చేశారు. టెంపుల్ టన్ అపార్టుమెంట్ నిర్మాణం కోసం కృష్ణారెడ్డి దగ్గర రవీంద్రానగర్కు చెందిన బి. సుబ్రహ్మణ్యేశ్వరరావు రూ.80 లక్షలు అప్పుగా తీసుకున్నారు. ఈక్రమంలో మాధవరావు అనే వ్యక్తితో కలిసి వెళ్లి ఆ డబ్బు తిరిగి ఇవ్వాలని కృష్ణారెడ్డి అడిగారు. దీంతో కొంతమంది యువకులతో కలిసి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆయన కుమారుడు రుషి కర్రలతో వారిపై దాడి చేశారు. ఈ ఘటనపై కృష్ణారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతలో అక్కడికి చేరుకున్న కృష్ణారెడ్డి అనుచరులు, భజరంగ్ దళ్ నాయకుడు అనిల్ బెహరా.. రుషితో పాటు అతడి అనుచరులపై ప్రతిదాడి చేశారు. ఇంతలో ఘటనా స్థలానికి చేరుకున్న పట్టాభిపురం పోలీసులు ఇరువర్గాల వారిని స్టేషన్కు తరలించారు. కృష్ణారెడ్డి, మాధవరావు మీద దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# శ్రీకాకుళం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు :కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



- శ్రీకాకుళం, అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన
- దిగ్విజయంగా ముగిసిందని కేంద్ర
- మంత్రి రామ్మోహన్ నాయుడు
- అన్నారు.

అమరావతి, నవంబర్ ,03 (రిపబ్లిక్ న్యూస్): శ్రీకాకుళం, అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన దిగ్విజయంగా ముగిసిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేసి వలసలు అరికడతామని చెప్పారు. 2025 నాటికి వంశధార ఫేజ్-2 పూర్తి చేస్తామని చెప్పారు. ఉత్తరాంధ్రలో ప్రాజెక్టులను పూర్తి చేస్తామని సీఎం చెప్పారన్నారు. గత ఐదేళ్ల నీటిపారుదల ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. శ్రీకాకుళం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అరసవల్లి ఆలయంలో ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని రామ్మోహన్ నాయుడు వివరించారు.


printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- **1906:** భారతీయ నాటకరంగానికి ఆద్యుడు, హిందీ సినీ పరిశ్రమలో పేరొందిన కళాకారుడు పృథ్వీరాజ్ కపూర్ జననం (మ.1972).
- **1933:** భారతీయ తత్వ శాస్త్రవేత్త, ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి స్వీకరించిన తొలి భారతదేశపు ఆర్థిక శాస్త్రవేత్త అమర్త్యా సేన్ జననం.
- **1936:** ఆస్ట్రేలియాకు చెందిన టెన్నిస్ క్రీడాకారుడు రాయ్ ఎమర్సన్ జననం.
- **1940:** రచయిత, సాహితీకారుడు పెండ్యాల వరవరరావు జననం.
- **1968:** రంగస్థల కళాకారిణి మణిబాల. ఎస్ జననం.
- **1984:** ప్రధాని ఇందిరా గాంధీ మరణానంతరం ఢిల్లీలో జరిగిన హింసాకాండలో 3000 మంది మరణించారు.
- **1998:** విలక్షణమైన నటుడు, నాటక ప్రయోక్త పి.ఎల్. నారాయణ మరణం (జ.1935).


పృథ్వీరాజ్ కపూర్


అమర్త్యా సేన్


రాయ్ ఎమర్సన్


పెండ్యాల వరవరరావు


మణిబాల


ఇందిరా గాంధీ


పి.ఎల్. నారాయణ

# ట్రెండింగ్‌లో 'మట్కా' ట్రైలర్.. సందీప్ రెడ్డి వంగా పోస్ట్

వరుణ్ తేజ్ హీరోగా కరుణ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మట్కా' శనివారం ట్రైలర్ విడుదలైంది.




వరుణ్ తేజ్ హీరోగా కరుణ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మట్కా' మీనాక్షి చౌదరి కథానాయిక. శనివారం విడుదలైన ట్రైలర్ యూట్యూబ్ ట్రెండింగ్‌లో ప్రథమ స్థానంలో దూసుకెళ్తాంది. దీనిపై వరుణ్ తేజ్ స్పందించారు. "మా ట్రైలర్పై విశేష స్పందన కనబరిచిన ప్రేక్షకులకు ధన్యవాదాలు. మీకు ఈ చిత్రాన్ని అందించేందుకు మేము ఎంతగానో ప్రయత్నిస్తున్నాం. నవంబర్ 14న థియేటర్లలో కలుద్దాం" అని పేర్కొన్నారు. ఈ ట్రైలర్పై దర్శకుడు సందీప్ రెడ్డి వంగా స్పందిస్తూ.. "ఇంటెన్సిఫైడ్ ట్రైలర్. వరుణ్.. నువ్వు చాలా పవర్ఫుల్ కనిపిస్తున్నావు. నటుడిగా నీలోని మరో కోణాన్ని చూసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. కంగ్రాట్స్ కరుణ కుమార్. టీమ్ అందరికి ఆల్ ది బెస్ట్" అని అన్నారు. "వరుణ్ బాబు.. కిల్లర్ ట్రైలర్.. నువ్వు అద్భుతంగా ఉన్నావు. తన అతిపెద్ద గ్యాంబ్లింగ్తో తప్పకుండా అందరిని అలరిస్తాడని నమ్ముతున్నా. సినిమా చూసేందుకు ఎదురుచూస్తున్నా" అని సాయిధరమ్ (దుర్గా) తేజ్ పోస్ట్ పెట్టారు.'పలాస 1978', 'శ్రీదేవి సోడా సెంటర్' చిత్రాలతో ప్రేక్షకులకు వినూత్న అనుభూతిని అందించారు దర్శకుడు కరుణ కుమార్. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'మట్కా'. పీరియాడిక్ డ్రామాగా సిద్ధమైంది. వరుణ్ నాలుగు భిన్నమైన గెటప్పుల్లో కనువిందు చేయనున్నారు. రతన్ ఖత్రి అనే గ్యాంబ్లర్ స్టోరీని ఆధారంగా చేసుకొని ఫిక్షనల్ కథ సిద్ధం చేశామని దర్శకుడు తెలిపారు. "వాసు అనే వ్యక్తి ప్రయాణమే ఈ కథ. 1958లో చిన్నతనంలోనే శరణార్థిగా బర్మా నుంచి వైజాగ్కు వస్తాడు. అక్కడినుంచి ఒక్కో మెట్టు ఎక్కుతూ 'మట్కా' కింగ్ ఎలా మారాడనేది కథ" అని వరుణ్ తేజ్ ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పారు.



# షారుక్ సినిమా.. పెద్దగా పారితోషికం అందుకోలేదు: తాప్సీ

బాలీవుడ్ చిత్ర పరిశ్రమను ఉద్దేశించి మాట్లాడారు నటి తాప్సీ



షారుక్ ఖాన్ హీరోగా రాజ్కుమార్ హిరాణీ తెరకెక్కించిన చిత్రం 'డంకీ' ఇందులో నటించినందుకు తానేమీ అధిక మొత్తంలో పారితోషికం పొందలేదని నటి తాప్సీ తెలిపారు. "సినీ పరిశ్రమలో ఎంతోకాలం నుంచి కొనసాగుతున్నా. భిన్నమైన చిత్రాలతో ప్రేక్షకులను అలరించాలని కోరుకుంటా. పారితోషికం విషయంలో నటీనటుల మధ్య వ్యత్యాసం ఉంటుందని అందరికీ తెలుసు. 'జుడ్వా 2', 'డంకీ' ప్రాజెక్టుల్లో నటించినందుకు పెద్ద మొత్తంలో రెమ్యునరేషన్ అందుకున్నానని పలువురు భావిస్తున్నారు. అందులో ఎలాంటి నిజం లేదు. సినీ పరిశ్రమలో హీరోయిన్ని ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చూస్తారు. మా సినిమాలో పెద్ద హీరో ఉన్నాడు. వేరే వాళ్లను ఎంచుకోవాల్సిన అవసరం ఏముంది అన్నట్లు కొంతమంది వ్యవహరిస్తుంటారు. మరికొంతమంది.. మేము మంచి ప్రాజెక్టులు ఇచ్చి మీ కెరీరు సాయం చేస్తున్నాం డబ్బుదేముంది అన్నట్లు మాట్లాడతారు. ఇలాంటి మాటలపై ప్రతిరోజూ పోరాటం చేస్తున్నా" అని ఓ ఆంగ్ల వెబ్సైట్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తాప్సీ తెలిపారు. అదేవిధంగా తమ సినిమాలో హీరోయిన్ గా ఎవరు నటించాలనే విషయాన్ని చాలా సందర్భాల్లో హీరోనే నిర్ణయిస్తాడన్నారు. కొంతమంది హీరోలు ట్రెండింగ్లో ఉన్నవారిని ఎంచుకుంటారని.. ఇంకొందరు తమని డామినేట్ చేయని వాళ్లను తీసుకుంటారని చెప్పారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు బీటౌన్లో వైరల్ గా మారాయి. పారితోషికం గురించి తాప్సీ ఈ విధంగా స్పందించడం ఇదే తొలిసారి కాదు. గతంలోనూ ఆమె చాలా సందర్భాల్లో రెమ్యునరేషన్లో వ్యత్యాసంపై మాట్లాడారు. "హీరోయిన్స్ అధిక మొత్తంలో డిమాండ్ చేస్తే సమస్యగా మారుతుంది. హీరో రెమ్యునరేషన్ పెంచితే అది అతని సక్సెస్ అభివర్ణిస్తారు. రోజు రోజుకీ ఈ వ్యత్యాసం పెరుగుతుంది" అంటూ గతంలో అసహనం వ్యక్తం చేశారు. ఇదే విషయంపై రవీనాటాండన్ కూడా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. "హీరోలకు, హీరోయిన్లకు ఇచ్చే రెమ్యునరేషన్లో దర్శక, నిర్మాతలు గతంలో చాలా వ్యత్యాసం చూపించేవాళ్లు. హీరోలు ఒక్క సినిమాతో సంపాదించింది.. మేము 15 చిత్రాలకు తీసుకున్న మొత్తంతో సమానంగా ఉండేది. హీరోయిన్స్ అందరి గురించి చెప్పడం లేదు. ఎక్కువమంది పరిస్థితి ఇలానే ఉండేది" అని తెలిపారు.



# కెప్టెన్ గా ఓటమికి నాదే బాధ్యత... కెరీర్ లో ఇదే అథమ దశ: రోహిత్

**మూడు టెస్టుల సిరీస్లో తొలిసారి భారత్ వైట్వాష్కు గురైంది. శ్రీలంక చేతిలో ఘోర ఓటమితో భారత్కు వచ్చిన కివీస్ చేతిలో కావడమే అభిమానులను మరింత బాధించే అంశం.**





న్యూజిలాండ్ తో మూడు టెస్టుల సిరీస్ను భారత్ కోల్పోయింది. ముంబయిలోని వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్లో 147 పరుగుల టార్గెట్ను ఛేదించడంలో విఫలం కావడం అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్లో కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడాడు. సిరీస్ ఓటమి, పంత్ ఔట్, ఆసీస్ పర్యటనపై స్పందించాడు. టెస్టు సిరీస్ వైట్వాష్ కావడానికి కెప్టెన్గా తానే బాధ్యత వహిస్తానని.. తన కెరీర్లో ఇదే అథమ దశ ఇదేనని వ్యాఖ్యానించాడు."సిరీస్ ఓటమిని జీర్ణించుకోవడం చాలా కష్టం. మరీ ముఖ్యంగా గెలుస్తామనుకున్న ఇలాంటి మ్యాచ్ను కోల్పోవడం బాధిస్తుంది. మా స్థాయి క్రికెట్ను ఆడలేదనేది మాత్రం సుస్పష్టం. ఇలాంటి పిచ్పై ఎలా ఆడాలనేది పంత్, వాషింగ్టన్ సుందర్ చూపించారు. ఇంకాస్త యాక్టివ్గా ఉండాల్సింది. గత నాలుగైదేళ్లుగా దీనిపై చర్చిస్తూనే ఉన్నాం. కెప్టెన్గా, ఆటగాడిగా నా ఉత్తమ ప్రదర్శన లేదనుకుంటా. జట్టును సరైన మార్గంలో నడిపించలేదు. ఈ ఓటమికి పూర్తి బాధ్యత కెప్టెన్గా నాదే. సిరీస్ ను కోల్పోయినా కొన్ని సానుకూలతలు ఉన్నాయి. మా బౌలర్లు మంచిగానే బంతులేశారు. జట్టుగా మేం సఫలం కాలేకపోయాం" అని రోహిత్ వెల్లడించాడు."సిరీస్ ను క్వీన్ స్వీప్ చేసినందుకు ఎంతో సంతోషంగా ఉంది. మూడు మ్యాచ్లోనూ మా ఆటగాళ్లు అద్భుతంగా ఆడారు. బెంగళూరు టెస్టులో పేసర్లు కీలకపాత్ర పోషించారు. వేర్వేరు సమయాల్లో వేర్వేరు ఆటగాళ్లు రాణించారు. అజాజ్ పటేల్ ముంబయిలో బౌలింగ్ చేయడాన్ని ఆస్వాదించాడు. జట్టు ఆల్రౌండ్ ప్రదర్శన చేసింది. భవిష్యత్లో కూడా ఈ విధంగా ముందుకుసాగిలనుకుంటున్నాం. బ్యాటింగ్ లో కొంచెం దూకుడు ప్రదర్శించాం. బౌలింగ్లో భారత ఆటగాళ్లు ఎలా ఆడుతున్నారో అర్థం చేసుకుని మా వంతు కృషి చేయడానికి ప్రయత్నించాం. ఈ స్థానంలో ఉన్నందుకు చాలా సంతోషంగా ఉన్నాం" అని న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లేథమ్ అన్నాడు. ఓటమికి నాదే బాధ్యత... కెరీర్ లో ఇదే అథమ దశ: రోహిత్ మూడు టెస్టుల సిరీస్లో తొలిసారి భారత్ వైట్వాష్కు గురైంది. శ్రీలంక చేతిలో ఘోర ఓటమితో భారత్కు వచ్చిన కివీస్ చేతిలో కావడమే అభిమానులను మరింత బాధించే అంశం. న్యూజిలాండ్ తో మూడు టెస్టుల సిరీస్ను భారత్ కోల్పోయింది. ముంబయిలోని వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్లో 147 పరుగుల టార్గెట్ను ఛేదించడంలో విఫలం కావడం అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేసింది. మ్యాచ్ అనంతరం ప్రెస్ కాన్ఫరెన్స్లో కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడాడు. సిరీస్ ఓటమి, పంత్ ఔట్, ఆసీస్ పర్యటనపై స్పందించాడు. టెస్టు సిరీస్ వైట్వాష్ కావడానికి కెప్టెన్గా తానే బాధ్యత వహిస్తానని.. తన కెరీర్లో ఇదే అథమ దశ ఇదేనని వ్యాఖ్యానించాడు."సిరీస్ ఓటమిని జీర్ణించుకోవడం చాలా కష్టం. మరీ ముఖ్యంగా గెలుస్తామనుకున్న ఇలాంటి మ్యాచ్ను కోల్పోవడం బాధిస్తుంది. మా సా-ధ్యి క్రికెట్ను ఆడలేదనేది మాత్రం సుస్పష్టం. ఇలాంటి పిచ్పై ఎలా ఆడాలనేది పంత్, వాషింగ్టన్ సుందర్ చూపించారు. ఇంకాస్త యాక్టివ్గా ఉండాల్సింది. గత నాలుగైదేళ్లుగా దీనిపై చర్చిస్తూనే ఉన్నాం. కెప్టెన్గా, ఆటగాడిగా నా ఉత్తమ ప్రదర్శన లేదనుకుంటా. జట్టును సరైన మార్గంలో నడిపించలేదు. ఈ ఓటమికి పూర్తి బాధ్యత కెప్టెన్గా నాదే. సిరీస్ ను కోల్పోయినా కొన్ని సానుకూలతలు ఉన్నాయి. మా బౌలర్లు మంచిగానే బంతులేశారు. జట్టుగా మేం సఫలం కాలేకపోయాం" అని రోహిత్ వెల్లడించాడు."సిరీస్ ను క్వీన్ స్వీప్ చేసినందుకు ఎంతో సంతోషంగా ఉంది. మూడు మ్యాచ్లోనూ మా ఆటగాళ్లు అద్భుతంగా ఆడారు. బెంగళూరు టెస్టులో పేసర్లు కీలకపాత్ర పోషించారు. వేర్వేరు సమయాల్లో వేర్వేరు ఆటగాళ్లు రాణించారు. అజాజ్ పటేల్ ముంబయిలో బౌలింగ్ చేయడాన్ని ఆస్వాదించాడు. జట్టు ఆల్రౌండ్ ప్రదర్శన చేసింది. భవిష్యత్లో కూడా ఈ విధంగా ముందుకుసాగిలనుకుంటున్నాం. బ్యాటింగ్ లో కొంచెం దూకుడు ప్రదర్శించాం. బౌలింగ్లో భారత ఆటగాళ్లు ఎలా ఆడుతున్నారో అర్థం చేసుకుని మా వంతు కృషి చేయడానికి ప్రయత్నించాం. ఈ స్థానంలో ఉన్నందుకు చాలా సంతోషంగా ఉన్నాం" అని న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లేథమ్ అన్నాడు.

## అందం

# ఇంట్లోనే వేసుకునే ఈ బ్లీచ్‌తో మీ స్కిన్ ఇన్‌స్టంట్‌గా మెరుస్తుంది

ఉన్న చర్మ రంగుని పెంచుకోవాలని చాలా మంది ప్రయత్నిస్తారు. ఇందులో ముఖ్యంగా చేసేది బ్లీచ్‌లు వాడడం. సాధారణంగా స్కిన్ కలర్ పెరగడానికి కెమికల్స్‌తో ఉన్న క్రీమ్స్, బ్లీచ్‌లు మార్కెట్లో చాలానే ఉన్నాయి. కానీ, వీటిని వాడడం వల్ల స్కిన్ ప్రాబ్లమ్స్, సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. అలా కాకుండా నేచురల్‌గానే స్కిన్ మెరవాలన్నా, అందంగా కనిపించాలన్నా ఇంట్లోనే చక్కని బ్లీచ్‌ని తయారుచేసుకోవచ్చు. అదెలానో తెలుసుకోండి.





## తయారీ విధానం..




ఇప్పుడు చెప్పిన పదార్థాలన్నీ ఓ చిన్న బౌల్‌లో వేసి బాగా కలపాలి. వీటన్నింటిని బాగా మిక్స్ అయ్యే విధంగా ఉంచాలి. ఇందులో వేసిన పదార్థాలన్నీ కూడా స్కిన్‌కి మేలు చేసేవే. నిమ్మరసం సహజంగానే బ్లీచింగ్ గుణాలను కలిగి ఉంటుంది. పెరుగు కూడా బ్లీచ్ చేస్తూనే హైడ్రేట్ చేస్తుంది. ఇక తేనే చర్మానికి చక్కని మెరుపుని అందిస్తూ హైడ్రేట్ చేస్తుంది. దీంతో బాదం నూనె చర్మాన్ని మెరిసేలా చేస్తుంది.






## ఏం చేయాలి..



ముందుగా ముఖాన్ని చక్కలగా క్లీన్ చేసుకోవాలి. దీనికోసం గోరువెచ్చని నీటిని వాడండి. తర్వాత తయారుచేసి పెట్టుకున్న బ్లీచ్‌ని ఫేస్‌కి అప్లై చేయండి. ఇది స్కిన్ డెలికేట్ ఉన్న చోట అవాయిడ్ చేయడం మంచిది. దీనిని 15 నుంచి 20 నిమిషాల పాటు ఉంచండి. ఆరేలా చూడండి. తర్వాత ముఖాన్ని గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి. స్కిన్‌ని మెత్తని టవల్‌తో తుడవండి. తర్వాత మంచి మాయిశ్చరైజర్ రాయండి.

## బయటికి వెళ్ళినప్పుడు..



సాధారణంగా ఈ బ్లీచ్‌ని రాత్రి టైమ్‌లో వేయడం మంచిది. లేదా పగలు వేశారనుకోండి. ఇందులో నిమ్మరసం కలపడం వల్ల మీ స్కిన్ సెన్సెటీవ్‌గా మారుతుంది. కాబట్టి, కచ్చితంగా సన్‌స్క్రీన్ లోషన్ రాయాలి. లేదంటే స్కిన్ ఇరిటేషన్, ఇబ్బందిగా ఉంటుంది.

**గమనిక :** నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.